క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

గూడూరురూరల్ : మండలంలోని విందూరు అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు పౌరశాస్త్ర అధ్యాపకుడు ప్రవీణ్‌గురు పర్యవేక్షణలో సందర్శించారు. అంగన్‌వాడీ కార్యకర్త కోటేశ్వరి పాల్గొన్నారు.

బిల్లులు తప్పనిసరి

చిట్టమూరు: రైతులు తాము కొనుగోలు చేసే వరి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు సంబంధించి బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని ఏఓ సుచేంద్రప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం కొత్తగుంటలో విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఏఓ తనిఖీ చేశారు. దుకాణంలో స్టాకు రికార్డులను పరిశీలించారు.

వైభవంగా పోలేరమ్మ జాతర

దక్కిలి (బాలాయపల్లె): నిడిగల్లు గ్రామదేవత పోలేరమ్మ జాతర బుధవారం వైభవంగా ప్రారంభమైంది. జాతరలో భాగంగా మంగళవారం రాత్రి ఘటోత్సవం నిర్వహించారు. బుధవారం రాత్రి అమ్మవారి ప్రతిమను తయారు చేసి గురువారం తెల్లవారుజామున గ్రామ నడిబొడ్డున కొలువుదీర్చారు. గురువారం రాత్రి నిమజ్జనం చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

డిగ్రీ కాలేజీలో నాభూమి-నాదేశం

సైదాపురం(వెంకటగిరి): స్థానిక విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాభూమి-నాదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమృత కలశం తయారు చేసి, మట్టిని సేకరించి దేశరాజధాని ఢిల్లీకి పంపుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ అరుణ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు వెంకటసుబ్బయ్య, మంజునాథ్‌రెడ్డి, అధ్యాపకులు యుగంధర్, రేవతిరెడ్డి పాల్గొన్నారు.

జాబ్ కార్డులు అప్‌డేషన్ చేసుకోవాలి

చిల్లకూరు: ఉపాధి హామీ పథకంలో పనికి వచ్చే ప్రతి ఒక్కరూ తమ జాబ్ కార్డులను అప్‌డేషన్ చేసుకోవాలని ఏపీఓ గిరిబాబు అన్నారు. మండలంలోని కమ్మవారిపాళెంలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతాన్ని ఆయన బుధవారం ఆయన సందర్శించి, కూలీల జాబ్ కార్డులను పరిశీలించారు.

15 నుంచి నవరాత్రి ఉత్సవాలు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని పోలేరమ్మ ఆలయ శరన్నవరాత్రి ఉత్సవాల ఈ నెల 15 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ గంధవల్లి సిద్ధయ్య తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రోజూ అమ్మవారికి వివిధ అలంకరణలు, అభిషేక పూజలు, సహస్ర కుంకుమార్చన పూజలు జరుగుతాయన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వినియోగించొద్దు

వెంకటగిరిరూరల్: ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య పేర్కొన్నారు. బుధవారం ఉదయం పట్టణంలోని పలు టిఫన్ సెంటర్లను ఆయన సందర్శించి, నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. ఆయన వెంట శానిటరీ అధికారులు వెంకటేశ్వర్లు, నరేష్ ఉన్నారు.

అనుమతులు తప్పనిసరి

చిల్లకూరు: ఆక్వా సీడ్, కెమికల్స్ విక్రయించే వారు తప్పనిసరిగా కోస్టల్ అథారిటీ వారి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖాధికారి శ్రీనివాసనాయక్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఆయన చిల్లకూరులోని ఆక్వా కెమికల్, సీడ్ విక్రయించే వారితో సమీక్ష నిర్వహించారు. గూడూరు అసిస్టెంట్ మత్స్యశాఖాధికారి రాజేష్, అధికారులు రఘుబాబు, రెడ్యానాయక్ పాల్గొన్నారు.


వజ్రాయుధం.. సహ చట్టం

నాయుడుపేటటౌన్: సమాచారహక్కు చట్టం వజ్రాయుధం లాంటిదని, దీనిపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సమాచార హక్కు ప్రచార సంస్థ తిరుపతి జిల్లా కన్వీనర్ తీగల భాస్కర్ అన్నారు. బుధవారం ఆయన నాయుడుపేటలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.

అవగాహన అవసరం

వెంకటగిరిరూరల్: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని న్యాయ విజ్ఞాన ప్యానల్ అడ్వకేట్ రాజారాం పేర్కొన్నారు. పట్టణంలోని భవిత కార్యాలయంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు అనుపమ్మ, స్వప్న, ఫిజియోథెరపిస్టు సరిత, ఐఆర్‌పి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కళాకారుడు మృతి


మల్లికార్జునరావు (ఫైల్)

వెంకటగిరిరూరల్: గుండెపోటుతో ప్రముఖ పెయింటింగ్ కళాకారుడు మృతి చెందిన ఘటన గొడ్లగుంటలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు.. అంతటి మల్లికార్జున్‌రావు(45) బాబుఆర్ట్స్ స్థాపించి, కొన్నేళ్లుగా వెంకటగిరి పరిసర ప్రాంతాల్లో పెయింటింగ్ వేస్తున్నాడు. మంగళవారం తన అత్తవారి గ్రామం గొడ్లగుంటకు వెళ్లగా అక్కడ బాబు నిద్రిస్తున్న సమయంలో గుండెపోటుకు గురై మృతి చెందారన్నారు.

కండలేరులో 11.649 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం నాటికి 11.649 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి 50 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్‌కు 30 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రజారోగ్యానికి ఆరోగ్య సురక్ష


సైదాపురం: మందుల కిట్ అందజేస్తున్న డీఎంహెచ్‌ఓ


వెంకటగిరి రూరల్: పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సైదాపురం: ప్రజల ఆరోగ్యానికి జగనన్న సురక్షతో రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని డీఎంహెచ్‌ఓ డాక్టర్ పెంచలయ్య అన్నారు. మండలంలోని అనంతమడుగులో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో ఆయన పాల్గొని, మాట్లాడారు. పీఏసీఎస్ అధ్యక్షుడు బీ శివకుమార్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏఓ పురుషోత్తం శివకుమార్, వైద్యులు శ్రీధర్, శ్రావణి, శాంతి, గురవయ్య పాల్గొన్నారు.

వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి.

వెంకటగిరిరూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని పాలగొండ సత్రంలో జగనన్న సురక్ష నిర్వహించారు. వైద్యులు శివకృష్ణారెడ్డి, రెడ్డి ప్రసాద్, కీర్తిసాగరి, చైతన్య జ్యోతి పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట రూరల్: మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే జోరుగా కొనసాగించారు. మతకాముడి, కుదిరి, కొమ్మినేనిపల్లె సర్వే చేశారు.

అందరికీ కార్పొరేట్ వైద్యం

తడ: సురక్షతో పేదలందరికీ ప్రభుత్వ ఖర్చుతో కార్పొరేట్ తరహా వైద్యం అందుతుందని తహసీల్దార్ జయజయరావు అన్నారు.కారూరులో ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ కే రఘురెడ్డి, ఆర్‌కే సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విశేష స్పందన

దొరవారిసత్రం: మండలంలోని నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. బుధవారం కొత్తపల్లి సచివాలయం వద్ద ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం అధికారులు నిర్వహించారు. తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, ఏఓ రఘురామయ్య, డాక్టర్లు సంధ్య, యమినికృష్ణ, భువనేశ్వరి, పాల్గొన్నారు.

కేసవరంలో ఆరోగ్య సురక్ష

కోట: మండలంలోని కేసవరంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం జరిగింది. డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో వైద్యబృందం రోగులకు పరీక్షలు చేశారు. తహసీల్దార్ పద్మావతి, నాయకులు శ్రీరాంగురుస్వామి, ప్రసాద్, సుబ్బయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ మొబీన్ పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం లక్ష్యం

పెళ్లకూరు: జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను సృష్టించడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం చిల్లకూరు ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో జరిగిన జగనన్న సురక్ష నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, సర్పంచ్ పగడాల హరిబాబురెడ్డి, తహసీల్దార్ రామయ్య, ఎంపీడీవో సురేష్‌బాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెంకటరత్నం పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే లక్ష్యం

దక్కిలి (బాలాయపల్లి): ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం అని బాలాయపల్లి వైద్యాధికారి కళ్యాణ చక్రవర్తి తెలిపారు. బుధవారం మండలంలోని కయ్యూరులో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఎంపీడీఓ రవీంద్రబాబు, వైద్యాధికారులు వెంకటలక్ష్మి, వంశీకృష్ణ, లియోనా, ఎంఈఓ వెంకటేశ్వర్లు, బీరం ప్రదీప్ పాల్గొన్నారు.

రాపూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి అన్నారు. రాపూరు మండలం తెగచర్లలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. జేసీఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, నాయకులు మధురెడ్డి, పెంచస్వామి, బుజ్జిరెడ్డి పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా అరికడతాం


సీజ్ చేసిన ట్రాక్టర్లు, నిందితులతో ఎస్ఈబీ సీఐ ప్రసాద్

నాయుడుపేటటౌన్: సర్కిల్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా అరికట్టడానికి ముమ్మరంగా తనిఖీలు చేస్తూ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ ఆర్‌యూవీఎస్ ప్రసాద్ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను బుధవారం సీజ్ చేశారు. స్థానిక ఎస్ఈబీ కార్యాలయంలో విలేకరులకు ఈ వివరాలను వెల్లడించారు. ఇసుక అక్రమ తరలింపుపై సిబ్బందితో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. పెళ్లకూరు మండలం పుల్లూరు వద్ద దగ్గుబాటి నరేష్ అనే వ్యక్తి తన ట్రాక్టర్‌లో ఇసుక అక్రమంగా తరలిస్తుండగా గుర్తించి, పట్టుకున్నామన్నారు. అలాగే కలవకూరు వద్ద నెలబల్లి శంకరయ్య అనే వ్యక్తి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. రెండు ట్రాక్టర్‌లను సీజ్ చేసి, ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సీఐతోపాటు ఎస్ఈబీ పోలీసులు వెంకటేశ్వర్లు, రమణయ్య, రాజయ్య, డీ వెంకటేశ్వర్లు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

బడి బయట పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించాలి


మాట్లాడుతున్న గూడూరు డీఎల్‌డీఓ వాణిరెడ్డి

దక్కిలి: బడి బయట ఉన్న(డ్రాప్ అవుట్స్) పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని గూడూరు డీఎల్‌డీఓ వాణిరెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని 14 సచివాలయాలు పరిధిలో వెల్ఫేర్ అసిస్టెంట్లు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి బడిఈడు పిల్లలను గుర్తించాలన్నారు. ఎంపీడీఓ ప్రసన్నకుమారి, ఎంఈఓ కే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కేవీకేని సందర్శించిన ఆర్మేనిపాడు విద్యార్థులు


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

వెంకటగిరిరూరల్: పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఓజిలి మండలం ఆర్మేనిపాడు పాఠశాల విద్యార్థులు బుధవారం సందర్శించారు. కేవీకే ప్రధా న శాస్త్రవేత్త డాక్టర్ బి గోవిందరాజులు కేవీకేలో ఏ ర్పాటు చేసిన వివిధ ప్రదర్శన క్షేత్రాలు, నిమ్మ, బత్తాయి, సపోట, జామ, మామిడి, అరటి, డ్రాగన్ ఫ్రూట్స్ , నెట్ నర్సరీ, వర్మికంపోస్టు, పెరటికోళ్ల సాగు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త విజయశ్రీ, తిరుపాల్, నాగార్జునరెడ్డి, రాజీవన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సురేంద్రరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు


అన్నదానం చేస్తున్న ఎంపీపీ


కేక్ కట్ చేస్తున్న మధుసూదన్‌రెడ్డి

సూళ్లూరుపేట రూరల్: ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద బుధవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్నదానం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ముగం, కౌన్సిలర్లు మీజూరు రామకృష్ణ, జనార్థన్, జే వేణు, ఏ సురేష్, ఏ శ్రీధర్, బాబురెడ్డి, హుస్సేన్ పాల్గొన్నారు.


పెళ్లకూరులో..

పెళ్లకూరు: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం పసుపుకండ్రిగలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, నగరి నియోజకవర్గం పార్టీ పరిశీలకులు సీ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుబ్రమణ్యంనాయుడు, శ్రీనివాసులురెడ్డి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

వెంకటగిరిరూరల్: గ్రామ శివారులో పాడుపడిన ప్రభుత్వ పాఠశాల భవనంలో పేకాట స్థావరంపై దాడులు చేసి, నలుగురిని అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ నాగేశ్వరరావు, సివిల్ ఎస్ఐ నరసింహారావు తెలిపారు.సెబ్ సీఐ కథనం మేరకు.. మండలంలోని అమ్మపాళెం శివారులో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కొద్దిరోజులకు పేకాట జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో సెబ్ సీఐ తమ సిబ్బందితోపాటు సివిల్ ఎస్ఐతో కలసి దాడులు చేశారు. ఆ సమయంలో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకోగా ఇద్దరు పరారయ్యారు. జూదరుల నుంచి రూ.4800 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఉత్సవాలు విజయవంతం చేయండి


ఆహ్వాన పత్రికలు విడుదల చేస్తున్న ఆలయ కమిటీ చైర్ పర్సన్


ఆహ్వాన పత్రికలు విడుదల చేస్తున్న కమిటీ సభ్యులు

చిల్లకూరు: తూర్పుకనుపూరులో ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో ఈ నెల 15 నుంచి 24వ తేదీ వరకు జరగనున్న దేవి నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ ట్రస్టు బోర్డు చైర్‌పర్సన్ సిద్దారెడ్డి ఇంద్రసేనమ్మ కోరారు. ముత్యాలమ్మ ఆలయంలో బుధవారం ఆహ్వానపత్రికలు విడుదల చేశారు. ఆలయ ఈఓ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల ఆహ్వానపత్రికల విడుదల

చిల్లకూరు: మండలంలోని కలవకొండలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరగనున్న దసరా ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వానపత్రికలను బుధవారం ఆలయ ఆవరణలో విడుదల చేశారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కే ఆనంద్, ఈఓ నవీన్‌కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ జానకిరామిరెడ్డి, సభ్యులు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, నల్లయ్య, రామచంద్రయ్య, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.